# రక్షణ ప్రణాళిక



## రక్షణ ప్రణాళిక అనగా నేమి?

రక్షణ ప్రణాళిక ఆయన పిల్లలందరి సంతోషము కొరకైన దేవుని ప్రణాళిక. అది యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃముపై కేంద్రీకరించబడింది. మీరు యేసు క్రీస్తు యొక్క బోధనలు అనుసరించిన యెడల, మీరు ఈ జీవితములో శాశ్వతమైన మనశ్శాంతిని మరియు మరణము తరువాత నిత్య సంతోషమును కనుగొంటారు.

మీరు రక్షణ ప్రణాళిక గురించి నేర్చుకొనినప్పుడు, ఈ ప్రశ్నలకు జవాబులను మీరు కనుగొంటారు: "నేను ఎక్కడ నుండి వచ్చాను?" "జీవితములో నా ఉద్దేశము ఏమిటి?" "ఈ జీవితము తరువాత నేను ఎక్కడికి వెళతాను?"

## నేను ఎక్కడ నుండి వచ్చాను?

మీ జీవితము పుట్టుకతో ప్రారంభము కాలేదు, లేక మరణముతో అది ముగింపబడదు. మీరు ఆత్మ శరీరము (కొన్నిసార్లు ఆత్మ అని పిలవబడును) మరియు భౌతిక శరీరముతో చేయబడ్డారు. పరలోక తండ్రి మీ ఆత్మను సృష్టించారు, మరియు మీరు భూమి మీద పుట్టకముందు మీరు ఆయనతో జీవించారు. మీరు ఆయనను ఎరిగియున్నారు మరియు ప్రేమించారు, ఆయన మిమ్మల్ని ఎరిగియున్నారు మరియు ప్రేమించారు. ఈ సమయము భూమి మీద జీవితమునకు ముందు జీవితము అని పిలవబడింది.

> "ఆయన నామముపైన విశ్వసించు వారందరికి క్రీస్తు ద్వారా లోకము యొక్క పునాది నుండి సిద్ధపరచబడినది . . . రక్షణ (ప్రణాళిక)."
>
> ఆల్మా 22:13

భూమి మీద జీవితమునకు ముందు జీవితము అంతటా, మీరు సంతోషమునకు నడిపించు సూత్రములు మరియు ఆజ్ఞలు బోధింపబడ్డారు. మీరు తెలివియందు ఎదిగారు మరియు సత్యమును ప్రేమించుట నేర్చుకున్నారు. మీరు రక్షణ ప్రణాళిక గురించి బోధింపబడ్డారు. భూమి మీద జీవితమునకు ముందు జీవితమందు, యేసు క్రీస్తు రక్షకునిగా ఎన్నుకోబడ్డారు; ఆయన ద్వారా మీ తప్పుడు ఎంపికల ప్రభావములను జయించగలరని మీరు నేర్చుకున్నారు.

మీ కొరకు దేవుని ప్రణాళికలో ముఖ్యమైన భాగము భూమి మీదకు వచ్చి భౌతిక శరీరమును పొందుట మరియు సరియైన ఎంపికలను చేయడం నేర్చుకొనుట. మీరు పరలోక తండ్రి సన్నిధిలో జీవించుట గుర్తుంచుకొనరు, కాని తప్పు నుండి సరియైనది తెలుసుకొను సామర్ధ్యమును ఆయన మీకిస్తారు. ఆయన ప్రేమ

* ఎరుపు రంగులోని మాటలు 18 మరియు 19 పేజీలలో వివరించబడినవి.

కుటుంబము పరలోక తండ్రి ప్రణాళికకు కేంద్రము.





మరియు సత్యమును మీరు గుర్తుంచుకోగలుగుతారు. మీ అనుభవములు మరియు శోధనలు గుండా, మీరు ఏకరీతిగా సరియైన ఎంపికలు చేయుట నేర్చుకుంటారు. భూమి మీద మీ జీవితము ముగిసినప్పుడు, యేసు క్రీస్తు సహాయముతో, మీరు పరలోక తండ్రితో జీవించుటకు తిరిగి వెళ్ళగలుగుతారు.

భూమి మీద జీవితమునకు ముందు మీ జీవితములో, దేవుని ప్రణాళికను అనుసరించుటకు ఎన్నుకొనుట ద్వారా మాత్రమే ఈ జీవితములో మరియు నిత్యత్వము కొరకు మీరు శాశ్వతమైన శాంతిని మరియు తృప్తిని పొందగలరని మీరు నేర్చుకున్నారు. ఆయన మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు గనుక, పరలోక తండ్రి మీకు కర్తృత్వమును లేక ఎంపికలు చేయు శక్తిని ఇచ్చారు. ఆయన ప్రణాళికను మరియు ప్రభువైన యేసు క్రీస్తును అనుసరిస్తారా లేదా అని ఆయన మిమ్మల్ని ఎన్నిక చేయనిస్తారు.

దాని గురించి మీ జ్ఞాపకము దాచబడినప్పటికిని, ఈ భూమి మీదకు మీరు రాకముందు, మీరు మీ నిత్య తండ్రియైన దేవుని యొక్క, మరియు ఆయన కుమారుడైన యేసుక్రీస్తు యొక్క సన్నిధిలో జీవించారు. ఈ భూమిమీదకు వచ్చి ఒక శరీరమును పొందుటకు మరియు మీ సంతోషము కొరకు దేవుని ప్రణాళికను అనుసరించు విశేషావకాశము ఇవ్వబడినప్పుడు మీరు సంతోషముతో కేకలు వేసారు.

దేవుని ఆత్మ పిల్లలలో ఒకరైన సాతాను, పరలోక తండ్రికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి ఆయన ప్రణాళికను అంగీకరించలేదు. అతనికిష్టమైనది చేయటానికి మనందరిని బలవంతము చేయాలని అతను కోరాడు. విచారకరంగా, పరలోక తండ్రి పిల్లలలో అనేకమంది సాతానును వెంబడించుటకు ఎన్నుకున్నారు. సాతాను మరియు అతని అనుచరులు దేవుని సన్నిధి నుండి పంపివేయబడ్డారు మరియు భూమి మీద జన్మించుటకు అనుమతించబడలేదు. వారు ఆత్మలుగా ఉండుట కొనసాగించారు. వారు దైన్యముగా ఉన్నారు మరియు మీరు దైన్యముగా ఉండాలని వారు కోరుచున్నారు. విచారమును తెచ్చు వాటిని మరియు దేవునికి ఇష్టము లేని వాటిని చేయుటకు మిమ్మల్ని మరియు దేవుని పిల్లలందరిని వారు శోధిస్తారు.

భూమి మీద జీవితమునకు ముందు మీ జీవితములో, యేసు క్రీస్తునందు విశ్వాసమును కలిగియుండుటకు మరియు దేవుని ప్రణాళికను అనుసరించుటను మీరు ఎన్నుకున్నారు. ఎందుకంటే మీ ఎంపికల వలన, మీరు భూమి మీద జన్మించారు. ఇవే ఎంపికలను చేయుట ద్వారా మాత్రమే మీరు ఈ జీవితములో శాంతిని కనుగొనగలరు మరియు ఈ జీవితము ముగిసిన తరువాత పరలోక తండ్రితో జీవించుటకు తిరిగి వెళ్ళగలరు.

* ఎరుపు రంగులోని మాటలు 18 మరియు 19 పేజీలలో వివరించబడినవి.

ఈ జీవితమందు మనము నేర్చుకొనాల్సింది, అనుభవించవలసినది ఎక్కువగా ఉన్నది.

## జీవితములో నా ఉద్దేశము ఏమిటి?

**సృష్టి మరియు** **పతనము** భూమి పరలోక తండ్రి పిల్లలు జీవించుటకు మరియు అనుభవమును సంపాదించుట కొరకు ఒక స్థలముగా సృష్టించబడింది. ఆదాము, హవ్వలు భూమి మీదకు వచ్చిన దేవుని మొదటి పిల్లలు. వారు ఏదేను వనము అని పిలవబడిన ప్రదేశములో జీవించారు, అక్కడ వారింకా దేవుని సన్నిధిలో ఉన్నారు.

పరలోక తండ్రి ఆదాము, హవ్వలకు కర్తృత్వము, లేక ఎంపిక చేయు స్వాతంత్ర్యమును ఇచ్చారు. మంచి చెడుల జ్ఞానమిచ్చు చెట్టు ఫలమును తినరాదని ఆయన వారికాజ్ఞాపించారు. ఈ ఆజ్ఞకు లోబడుట అనగా వారు వనములోనే ఉండే వారు, కాని అనుభవములు మరియు సవాళ్ళు నుండి నేర్చుకొనుట ద్వారా పురోగతి చెందరు. నిషేధించబడిన ఫలము తినమని సాతాను ఆదాము హవ్వలను శోధించింది మరియు ఆవిధంగా చేయటానికి వారు ఎన్నుకున్నారు. ఇది దేవుని ప్రణాళికలో భాగము. వారి నిర్ణయము వలన, వారు దేవుని సన్నిధి నుండి శారీరకంగా మరియు ఆత్మీయముగా వేరుచేయబడ్డారు. వారు మర్త్యులయ్యారు, అనగా వారు పాపము మరియు మరణమునకు లోబడ్డారు. ఆయన సహాయము లేకుండా ఆయన వద్దకు వారు తిరిగి వెళ్ళలేకపోయారు. దేవునినుండి వారు శారీరకముగా మరియు ఆత్మీయముగా వేరు చేయబడుట పతనము అని పిలవబడింది.

ఆదాము, హవ్వలకు రక్షణ ప్రణాళిక బోధించుటకు దేవదూతలను మరియు పరిశుద్ధాత్మను పరలోక తండ్రి పంపారు. ఈ ప్రణాళికకు కేంద్రము యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము, అది దేవుని పిల్లలు పతనము యొక్క ప్రభావములను జయించుటకు, ఈ జీవితములో మరియు నిత్యత్వములో సంతోషమును కలిగియుండుటకు సాధ్యపరచును.

* ఎరుపు రంగులోని మాటలు 18 మరియు 19 పేజీలలో వివరించబడినవి.

“ఆదాము అతిక్రమము చేయని యెడల,
అతడు పతనమైయుండే వాడు కాడు,
కాని అతడు ఏదేను తోటలోనే
నిలిచి యుండే వాడు, . . .

*“మరియు (ఆదాము, హవ్వలు)
సంతానము లేక యుండెడివారు;
అందువలన ఆనంతము లేక వారు
అమాయకపు స్థితిలో ఉండేవారు,
ఎందుకనగా వారు దైన్యమునెరుగరు;
మంచిని చేయరు, ఏలయనగా
వారు పాపమునెరుగరు.*

*“కాని ఇదిగో, సకల కార్యములను
ఎరిగిన ఆయన యొక్క వివేకమందు
అన్ని వస్తువులు చేయబడినవి.*

*“ఆదాము మనుష్యులుండునట్లు
పతనమాయెను, మరియు మనుష్యులు
సంతోషమును కలిగియుండునట్లు
వారు ఉన్నారు.”*

2 నీఫై 2:22–25


THE
BOOK

## భూమి మీద మీ జీవితము

పతనము వలన, మీరు దేవుని నుండి శారీరకంగా మరియు ఆత్మీయంగా వేరు చేయబడ్డారు. ఈ వేరు పాటు ఆయన పిల్లల కొరకైన దేవుని ప్రణాళిక. ఆయన సన్నిధిని విడిచి భూమి మీదకు వచ్చుటలో మీ ఉద్దేశము ఒక శరీరమును పొందుట, అనుభవమును సంపాదించుట, మరియు సరియైన ఎంపికలను చేయుట నేర్చుకొనుటను కలిగియున్నది.

> "నేను దేవుని బిడ్డను,
> ఆయన నన్ను ఇక్కడికి పంపారు,
> ఆయన నాకు భూలోక
> గృహాన్ని ఇచ్చారు
> దయగల ప్రియమైన తల్లిదండ్రులతో,
> నన్ను నడిపించుము, నాకు
> దారిచూపుము, నా ప్రక్కన నడువుము,
> మార్గము కనుగొనుటకు
> నాకు సహాయపడుము.
> నేను చేయాల్సినదంతా
> నాకు నేర్పుము
> ఎదో ఒకరోజు ఆయనతో
> జీవించుటకు."
>
> ***కీర్తనలు*, సం. 301**

జీవితములో అనేక దశలు సంతోషమును మరియు కొంత విచారమును తెచ్చును. ఈ అనుభవములు మంచి చెడుల మధ్య తేడాను మరియు సరియైన ఎంపికలను చేయుటను నేర్చుకొనుటకు మీకు సహాయపడును. దేవునిని నిర్లక్ష్యము చేసి పాపము చేయుటకు సాతాను మిమ్మల్ని శోధించుచుండగా, మంచిని చేయుటకు మరియు ఆయనను వెంబడించుటకు దేవుడు మిమ్మల్ని ప్రభావితం చేయును. (పాపమనగా తెలిసి తప్పు చేయుటకు ఎన్నుకొనుట లేక సరియైనది చేయకపోవుట.) దేవునిని వెంబడించుటకు మరియు ఆయన ఆజ్ఞలను పాటించుటకు మీరు ఎన్నుకొన్నప్పుడు, మీరు తెలివియందు మరియు ప్రవర్తనా బలమునందు ఎదుగుతారు. మీరు శోధన కాలములందు ఆనందమును అనుభవించగలరు, మరియు శాంతిగల ఆత్మతో జీవితపు సవాళ్ళను మీరు ఎదుర్కొనగలరు.

మీరు మీ జీవితములో అనేక మంచి ఎంపికలను చేసారు, కాని మీరు కొన్ని తప్పుడు ఎంపికలను కూడ చేసారు. మీరు తప్పుడు ఎంపికలను చేసి, పాపము చేసినప్పుడు, మిమ్మల్ని మీరు దేవుని నుండి కొంత వరకు వేరుచేసుకొనుచున్నారు. లేఖనములు ఈ వేరుపాటును ఆత్మీయ మరణమని సంభోధించును. మీరు దేవుని నుండి వేరు చేయబడుటకు అదనంగా, పాపము నేరభావనను, అవమానమును కూడ తెచ్చును. మీకై మీరు పాపమును, దాని ప్రభావములను జయించలేరు.

* ఎరుపు రంగులోని మాటలు 18 మరియు 19 పేజీలలో వివరించబడినవి.

### యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము

పరలోక తండ్రి మిమ్మల్ని ప్రేమిస్తున్నారు కనుక, ఆయన తన కుమారుడైన యేసు క్రీస్తును మీ పాపముల కొరకు చెల్లించుటకు పంపెను. ఈ చెల్లింపు యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తములో భాగము. యేసు క్రీస్తు మీ పాపములు, బాధలు, రోగములు, మరియు విచారముల కొరకు స్వచ్ఛందముగా బాధింపబడెను. ఆయన కనికరము మరియు కృప ద్వారా, ఆయన మీ శ్రమలందు మీకు సహాయపడగలరు మరియు మీ పాపముల నుండి కలిగిన నేరభావన మరియు అవమానము నుండి విడిపించును.

> "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."
> యోహాను 3:16

మీ పాపముల కొరకు చెల్లించుటలో, యేసు మీ కర్తృత్వమును లేక వ్యక్తిగత బాధ్యతను తీసివేయలేదు—మీ ఇష్టానికి వ్యతిరేకంగా ఆయన మిమ్మల్ని శుద్ధి చేయరు. ఆయన సహాయమును మరియు బలమును పొందుటకు, మీరు ఆయనయందు విశ్వాసమును సాధన చేయాలి, బాప్తిస్మము పొందాలి, పరిశుద్ధాత్మను పొందాలి మరియు మిగిలిన మీ జీవితకాలమంతా ఆయన బోధనలను అనుసరించుటకు ఎన్నుకోవాలి. మీరు ప్రాయశ్చిత్తఃముపై ఆధారపడినప్పుడు, మీరు దేవుని ప్రేమను అనుభూతిచెందుతారు, మరియు మీ శ్రమలను సహించుటకు ఆయన మీకు సహాయపడతారు. మీరు ఆనందమును, శాంతిని మరియు ఓదార్పును అస్వాదిస్తారు. జీవితములో అన్యాయమైనదిగా కనబడినదంతా యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిఃత్తము, మరియు పరలోక తండ్రి యొక్క కృప, ప్రేమ ద్వారా సరియైనదిగా చేయబడును. రక్షణ ప్రణాళికలో కేంద్ర బిందువు ప్రాయశ్చిఃత్తము.

## ఈ జీవితము తరువాత నేనెక్కడికి వెళతాను?

భూలోక అవలోకనము నుండి శారీరక మరణము ముగింపు వలె కనబడును, కాని నిజానికి అది ఆరంభము, పరలోక తండ్రి ప్రణాళికలో ముందు మెట్టు. మరణమందు, మీ ఆత్మ మీ శరీరమును విడిచి ఆత్మ లోకమునకు వెళ్లును, అది శిక్షణ మరియు సిద్ధపాటు స్థలము. ఆత్మ లోకములో, ఈ జీవితములో మీ జ్ఞాపకములు మీతోనే ఉంటాయి.

* ఎరుపు రంగులోని మాటలు 18 మరియు 19 పేజీలలో వివరించబడినవి.

గెత్సేమనే వనములో రక్షకుడు మన పాపముల కొరకు శ్రమపడెను.



మరణమందు మీ ఆత్మ మీ శరీరమును విడిచి ఆత్మ లోకమునకు వెళ్ళును, అది సిద్ధపాటుకు, నేర్చుకొనుటకు మరియు చింత, విచారము నుండి విశ్రాంతి తీసుకొను స్థలము.

మరణము మీ వ్యక్తిత్వాన్ని లేక మంచి లేక చెడు కొరకు మీ కోరికను మార్చదు. భూమి మీద మీ జీవితమందు క్రీస్తును అనుసరించుటకు మీరు ఎన్నుకొనిన యెడల, ఆత్మ లోకములో మీరు శాంతిని కలిగియుంటారు మరియు చింతల నుండి విశ్రాంతిగా ఉంటారు. యేసు క్రీస్తును అనుసరించుటకు ఎన్నుకొనని వారు మరియు పశ్చాత్తాపపడని వారు విచారముగా ఉంటారు.

ఆయన పిల్లలలో అనేకమంది వారి జీవితకాలమందు యేసు క్రీస్తును గురించి తెలుసుకొనుటకు ఎన్నడూ అవకాశమును కలిగియుండరని మరియు మిగిలిన వారు ఆయనను వెంబడించుటకు ఎన్నుకొనరని పరలోక తండ్రి ఎరుగును. ఎందుకంటే ఆయన తన పిల్లలను ప్రేమిస్తున్నారు గనుక, ఆయన ప్రణాళిక గురించి నేర్చుకొనుటకు, యేసు క్రీస్తునందు విశ్వాసము కలిగియుండుటకు, పశ్చాత్తాపపడుటకు ఆత్మ లోకములో ఉన్న వారి కొరకు ఒక మార్గమును దేవుడు సిద్ధపరచెను. యేసు క్రీస్తును అంగీకరించి అనుసరించువారు శాంతిని మరియు విశ్రాంతిని కలిగియుంటారు.

## పునరుత్థానము మరియు తీర్పు

భూమి మీదకు వచ్చిన వారందరికి దేవుని యొక్క గొప్ప వరములలో ఒకటి పునరుత్థానము, అది యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము ద్వారా సాధ్యము చేయబడెను. యేసు సిలువపై మరణించినప్పుడు, ఆయన ఆత్మ ఆత్మలోకమునకు వెళ్ళెను. మూడు రోజుల తరువాత, ఆయన ఆత్మ తన మహిమపరచబడిన, ఇక ఎన్నటికీ చనిపోని పరిపూర్ణమైన శరీరముతో ఏకము చేయబడింది. శరీరము మరియు ఆత్మ ఏకము చేయబడుట పునరుత్థానము అని పిలవబడింది. భూమి మీద పుట్టిన ప్రతిఒక్కరు పునరుత్థానము చెందుతారు.

మీరు పునరుత్థానము చెందిన తరువాత, మీ క్రియలు మరియు మీ హృదయపు కోరికలను బట్టి తీర్పు తీర్చబడుటకు దేవుని యెదుటకు మీరు వెళతారు.

* ఎరుపు రంగులోని మాటలు 18 మరియు 19 పేజీలలో వివరించబడినవి.

పునరుత్థానము చెందిన రక్షకుడు మరియకు కనబడెను.



మహిమ క్రమములు


మీరు తీర్పు తీర్చబడిన తరువాత, మీరు ఒక మహిమ స్థాయిలో జీవిస్తారు. ప్రతిఒక్కరి క్రియలు మరియు కోరికలు వేర్వేరుగా ఉంటాయి గనుక, పరలోకము వేర్వేరు రాజ్యములు, లేక మహిమ క్రమములను కలిగియున్నది.

**సిలెస్టియల్ రాజ్యము.** పరలోక తండ్రి మరియు యేసు క్రీస్తు సిలెస్టియల్ రాజ్యములో నివసిస్తారు. యేసు క్రీస్తు యొక్క సువార్త ప్రకారము మీరు జీవించి, ప్రాయశ్చిత్తఃము ద్వారా పాపము నుండి శుద్ధి చేయబడిన యెడల, ఈ ఉన్నతమైన రాజ్యములో ఒక స్థలమును మీరు పొందుతారు. మీరు దేవుని సన్నిధిలో జీవిస్తారు మరియు సంపూర్ణమైన ఆనందమును తెలుసుకొంటారు.

**టిరెస్ట్రియల్ రాజ్యము.** యేసు క్రీస్తు యొక్క సువార్తను అంగీకరించుటకు తిరస్కరిస్తారు కాని గౌరవప్రదమైన జీవితాన్ని జీవించే జనులు టిరెస్ట్రియల్ రాజ్యములో జీవిస్తారు.


**టిలెస్టియల్ రాజ్యము.** వారి పాపములందు కొనసాగుతూ పశ్చాత్తాపపడని వారు టిలెస్టియల్ రాజ్యములో ఒక స్థలమును పొందుతారు.

**యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము రక్షణను సాధ్యము చేయును.**



## ప్రణాళిక నాకు ఏ ఉద్దేశ్యమును కలిగియున్నది?

దేవుడు మీ తండ్రి యని, ఆయన మిమ్మల్ని ప్రేమిస్తున్నారని, ఇక్కడ అనుభవము మరియు జ్ఞానము సంపాదించుటకు ఈ జీవితము తరువాత ఆయన వలె అగుటకు ఆయన దానిని సాధ్యము చేసారని మీరు గ్రహించినప్పుడు, మీ జీవితకాలమందు మీ నిర్ణయాల యొక్క ప్రాముఖ్యతను మీరు ఎరుగుదురు. పరలోక తండ్రి యొక్క ప్రణాళికలోని పూర్తి దీవెనలను పొందుటకు మీరు తప్పక యేసు క్రీస్తును అనుసరించాలని మీరు గ్రహిస్తారు.



## నేను ఎలా తెలుసుకోగలను?

ప్రవక్త జోసఫ్ స్మిత్ ద్వారా యేసు క్రీస్తు యొక్క సువార్త పునఃస్థాపన వలన రక్షణ ప్రణాళిక గురించి గొప్ప జ్ఞానము కలిగింది.

ప్రార్థనయందు పరలోక తండ్రిని అడుగుట ద్వారా ఈ విషయాలు సత్యమని మీకై మీరు తెలుసుకొనగలరు. ఆయన మీకు పరిశుద్ధాత్మ ద్వారా సమాధానమిస్తారు. పరిశుద్ధాత్మ దేవుని ఆత్మగా కూడా పిలవబడింది, మరియు ఆయన పాత్రలలో ఒకటి, సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుట. భావములు, ఆలోచనలు, మరియు అభిప్రాయాల ద్వారా పరిశుద్ధాత్మ సత్యమును బయల్పరచును మరియు నిర్ధారించును. పరిశుద్ధాత్మ నుండి కలుగు భావములు శక్తివంతమైనవి, కాని అవి సాధారణంగా సౌమ్యమైనవి మరియు నెమ్మదియైనవి. బైబిలులో బోధింపబడినట్లుగా, "ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము" (గలతీయులకు 5:22–23). ఈ సందేశము సత్యమని పరిశుద్ధాత్మ నుండి ఈ భావములు నిర్ధారించును. అప్పుడు జోసఫ్ స్మిత్ ద్వారా పునఃస్థాపించబడినట్లుగా యేసు క్రీస్తు యొక్క బోధనలతో ఐక్యముగా మీరు జీవిస్తారా లేదో మీరు ఎంపిక చేయాల్సినవసరమున్నది.

### *నేను ఎలా ప్రార్థించాలి?*

- మీ పరలోక తండ్రిని పిలవాలి.
- *మీ హృదయపు భావాలను వ్యక్తపరుచుము (కృతజ్ఞత, ప్రశ్నలు, మోర్మన్ యొక్క గ్రంథమును గూర్చి మరియు మిషనరీలు బోధించిన సత్యమును నిర్ధారించుటకు మనవులు).*
- ముగింపు ("యేసు క్రీస్తు నామములో, ఆమేన్").

నిజాయితీగల ప్రార్థన ద్వారా సత్యమును మీరు తెలుసుకొనగలరు.



## పదముల జాబితా

**కర్తృత్వము** మంచి చెడుల మధ్య సరియైనది, తప్పు మరియు ఒప్పు మధ్య ఎన్నుకొనుటకు దేవుని నుండి వరము.

**ప్రాయశ్చిత్తఃము** దేవునితో సమాధానపడుటకు మనకు సాధ్యపరచు సంఘటన. ప్రాయశ్చిత్తఃము అనగా పాపముల పరిహారము కొరకు శ్రమపడుట, తద్వారా పశ్చాత్తాపపడు పాపుల నుండి పాపపు ప్రభావములను తీసివేయుట.. సమస్త మానవాళి కొరకు పరిపూర్ణమైన ప్రాయశ్చిత్తఃము చేయుటకు యేసు క్రీస్తు ఒక్కరు మాత్రమే సమర్ధునిగా ఉన్నారు. మన పాపముల కొరకు ఆయన బాధనొందుట, ఆయన రక్తము చిందించుట మరియు ఆయన మరణము మరియు పునరుత్థానము ఆయన ప్రాయశ్చిత్తములో చేర్చబడినవి. ప్రాయశ్చిత్తఃము వలన, జీవించిన ప్రతిఒక్కరు పునరుత్థానము చెందుతారు. ప్రాయశ్చిత్తఃము మన పాపములనుండి క్షమించబడుటకు మరియు దేవునితో శాశ్వతంగా జీవించుటకు ఒక మార్గమును కూడా మనకిచ్చును.

**పతనము** మానవాళి మర్త్యులైన సంఘటన. అది దేవుని నుండి ఆత్మీయంగా, భౌతికంగా వేరగుట నుండి కలిగింది. తొలి మానవులైన ఆదాము, హవ్వలు దేవుని ఆజ్ఞలకు అవిధేయులగుట వలన, వారు ఆయన సన్నిధి నుండి వేరు చేయబడ్డారు (ఈ వేరు పాటు ఆత్మీయ మరణమని కూడ పిలవబడింది) మరియు మర్త్యులయ్యారు (శారీరక మరణానికి లోబడ్డారు). ఆదాము, హవ్వల వంశస్థులుగా, మనము కూడ దేవుని నుండి వేరు చేయబడ్డాము మరియు శారీరక మరణమునకు లోబడతాము. యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము శారీరక, ఆత్మీయ మరణములను జయించెను.

**కృప** యేసు క్రీస్తు యొక్క కనికరము మరియు ప్రేమ ద్వారా దైవిక సహాయము మరియు బలము ఇవ్వబడెను. ఆయన కృప ద్వారా, ఆయన ప్రాయశ్చిత్తఃము ద్వారా సాధ్యము చేయబడి, సమస్త మానవాళి పునరుత్థానము చెందును. ఆయన కృప ద్వారా, నిరంతరము పశ్చాత్తాపపడుతూ ఆయన సువార్త ప్రకారము జీవించు వారు ఈ జీవితములో మరియు రాబోవు జీవితంలో పరలోక తండ్రికి శాశ్వతమైన సామీప్యతను అనుభూతిచెందుతారు.

**విధి** యాజకత్వపు అధికారము చేత నెరవేర్చబడు పరిశుద్ధమైన, ఆచారబద్ధమైన కార్యము. ఉదాహరణలు బాప్తీస్మము, పరిశుద్ధాత్మను పొందుట, మరియు సంస్కారము. విధులు తరచుగా దేవునితో నిబంధనలలోనికి ప్రవేశించు మార్గములు..

**శారీరక మరణము** మర్త్య శరీరము నుండి ఆత్మ వేరు చేయబడుట. భౌతిక శరీరము చనిపోయినప్పుడు, ఆత్మ ఆత్మ లోకములో జీవించుట కొనసాగించును.

మనము పునరుత్థానము ద్వారా శారీరక మరణమును జయిస్తాము, అది యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము ద్వారా సాధ్యము చేయబడింది.

**రక్షణ ప్రణాళిక** పరలోక తండ్రి యొక్క ప్రణాళిక మనము ఆయన వలె అగుటకు మరియు సంపూర్ణ సంతోషమును పొందుటను సాధ్యము చేయును. ఈ ప్రణాళిక యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃముపై కేంద్రీకరించబడింది, మరియు అన్ని ఆజ్ఞలు, విధులు మరియు సువార్త యొక్క బోధనలను కలిగియున్నది.

**భూమి మీద జీవితమునకు ముందు జీవితము** ఈ భూమి మీద మనము పుట్టకముందు మన జీవితము. భూమి మీద జీవితమునకు ముందు జీవితములో, మనము మన పరలోక తండ్రి యొక్క సన్నిధిలో ఆయన ఆత్మ బిడ్డలుగా జీవించాము. మనము భౌతిక శరీరాలను కలిగిలేము.

**పునరుత్థానము** భౌతిక మరణము తరువాత, మాంసము మరియు ఎముకలు గల పరిపూర్ణమైన భౌతిక శరీరముతో ఆత్మ ఏకమగుట. యేసు క్రీస్తు మొదట పునరుత్థానము చెందెను. పునరుత్థానము తరువాత, ఆత్మ మరియు శరీరము ఎన్నటికీ వేరు చేయబడవు, మరియు వ్యక్తి శాశ్వతంగా జీవించును. ప్రాయశ్చిత్తఃము వలన జీవించిన ప్రతి ఒక్కరు పునరుత్థానము చెందుతారు.

**రక్షణ** పాపము మరియు మరణము నుండి విడుదల. యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము ద్వారా రక్షణ సాధ్యము చేయబడెను. యేసు క్రీస్తు యొక్క పునరుత్థానము ద్వారా, ప్రతిఒక్కరు మరణము యొక్క ప్రభావములను జయిస్తారు. యేసు క్రీస్తు నందు విశ్వాసము ద్వారా మనము పాపము యొక్క ప్రభావములనుండి కూడా రక్షించబడగలము. పశ్చాత్తాపము మరియు సువార్త యొక్క చట్టములు మరియు విధులకు విధేయత, క్రీస్తుకు సేవ నందు ప్రత్యక్షపరచబడును.

**ఆత్మ** పుట్టకముందు పరలోక తండ్రితో జీవించిన వ్యక్తి యొక్క భాగము ఆత్మ. భూమి మీద జీవితమందు, ఆత్మ శరీరముతో చేర్చబడును. మరణము తరువాత ఆత్మ జీవించుట కొనసాగించును.

**ఆత్మ లోకము** మరణమునకు మరియు పునరుత్థానమునకు మధ్య మన ఆత్మలు వెళ్ళు స్థలము. వారి జీవితములందు నీతిగల వారి కొరకు, ఆత్మ లోకము శాంతి మరియు సంతోషముగల స్థలము.

**ఆత్మీయ మరణము** ఆయన ఆజ్ఞలకు అవిధేయులగుట వలన దేవుని నుండి కలుగు వేరు పాటు. మనము పశ్చాత్తాపపడి, ఆయన ఆజ్ఞలను పాటించినప్పుడు, యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము ద్వారా ఆత్మీయ మరణము నుండి మనము రక్షించబడ్డాము.

## అదనపు అధ్యయనము

క్రింది ప్రశ్నలు మరియు లేఖనాలు ఈ కరపత్రములోని సూత్రములను గురించి ఎక్కువగా నేర్చుకోవటానికి మరియు వాటిని ధ్యానించుటకు మీకు సహాయపడును. జాబితా విస్తారమైనది కాదు; లేఖనాలలో అధోజ్ఞాపికలు మరియు క్రాస్ రిఫరెన్సులు అదనపు భాగములు మరియు వనరులకు మిమ్మును సూచించును.

**మీరు పుట్టకముందు దేవునితో మీ అనుబంధమేమిటి?**

యిర్మీయా 1:5 (బైబిలు, పాత నిబంధన)

హెబ్రీయులకు 12:9 (బైబిలు, క్రొత్త నిబంధన)

**పతనము అనగా నేమిటి? అది ఎందుకు అవసరము?**

2 నీఫై 2:14–26 (మోర్మన్ యొక్క గ్రంథము, 58–59 పేజీలు)

ఆల్మా 42:2–9 (మోర్మన్ యొక్క గ్రంథము, 311–12 పేజీలు)

**ఇక్కడ మీ జీవితము యొక్క ఉద్దేశ్యమేమిటి? ప్రతిరోజు మీరు చేయు నిర్ణయాలను ఈ జ్ఞానము ఎలా ప్రభావితం చేస్తుంది?**

2 నీఫై 2:25–27 (మోర్మన్ యొక్క గ్రంథము, 59 పేజీ)

ఆల్మా 34:32 (మోర్మన్ యొక్క గ్రంథము, 295 పేజీ)

**ప్రాయశ్చిత్తఃము అనగా నేమి? అది మీ అనుదిన జీవితములో ఎలా సహాయపడగలదు?**

యోహాను 3:16–17 (బైబిలు, క్రొత్త నిబంధన)
రోమా 3:23–25 (బైబిలు, క్రొత్త నిబంధన)
2 నీఫై 2:6–8 (మోర్మన్ యొక్క గ్రంథము, 57 పేజీ)
ఆల్మా 7:11–12 (మోర్మన్ యొక్క గ్రంథము, 225 పేజీ)
ఆల్మా 42:22–23 (మోర్మన్ యొక్క గ్రంథము, 312–13 పేజీలు)

---

---

---

**ఆత్మ లోకము అనగా నేమి? అక్కడ ఏమి జరుగును?**

1 పేతురు 4:6 (బైబిలు, క్రొత్త నిబంధన)
ఆల్మా 40:11–14 (మోర్మన్ యొక్క గ్రంథము, 308 పేజీ)

---

---

---

**పునరుత్థానము చెందుట అనగా అర్థమేమిటి? ఎవరు పునరుత్థానము చెందుతారు? పునరుత్థానము ఎందుకు ముఖ్యమైనది?**

2 నీఫై 9:13–15 (మోర్మన్ యొక్క గ్రంథము, 73–74 పేజీలు)
ఆల్మా 11:42–45 (మోర్మన్ యొక్క గ్రంథము, 236–37 పేజీలు)

---

---

---

**పరలోకము అనగా నేమి? అక్కడ వేర్వేరు మహిమ క్రమములు ఎందుకు ఉన్నాయి?**

1 కొరింథీయులకు 15:40–43 (బైబిలు, క్రొత్త నిబంధన)

---

---

---

# మాతో ఆరాధించుము

పునఃస్థాపించబడిన సువార్త మీ జీవితాన్ని
ఎలా దీవించగలదో వచ్చి చూడుము



సంస్కార సమావేశము ముఖ్యమైన ఆరాధన కార్యక్రమము. అది సాధారణంగా గంటకు పైగా ఉంటుంది, ముఖ్యముగా క్రింది వాటిని కలిగియుండును:

***కీర్తనలు:*** సమూహము చేత పాడబడును. (కీర్తన పుస్తకములు ఇవ్వబడును.)

ప్రార్థనలు: స్థానిక సభ్యుల చేత చేయబడును.

***సంస్కారము:*** యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము జ్ఞాపకార్థమందు రొట్టె మరియు నీరు దీవించబడి అందించబడును.

***ప్రసంగీకులు:*** సాధారణంగా సమూహములో ముందుగా నియమించబడిన ఒకరు లేక ఇద్దరు సభ్యులు సువార్త విషయాలపై మాట్లాడతారు.

***దుస్తులు:*** పురుషులు మరియు బాలురు సాధారణంగా కోటు లేక షర్టు మరియు టైలతో మంచి పాంటులను ధరిస్తారు. స్త్రీలు మరియు బాలికలు సాధారణ వస్త్రములు లేక స్కర్టులను ధరిస్తారు.

ఆరాధనా కార్యక్రమములందు విరాళములు అడగబడవు.

మీ ఆసక్తులు మరియు వయస్సు గుంపు ప్రకారము అదనపు సమావేశములకు హాజరగుటకు కూడ మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. ఈ సమావేశముల క్రమము మరియు లభ్యత భిన్నంగా ఉండవచ్చు.

***ఆదివారపు పాఠశాల:*** లేఖనాలు మరియు సువార్త సిద్ధాంతములను అధ్యయనము చేయటానికి తరగతులు.

***యాజకత్వపు సమావేశములు:*** 12 ఏండ్లు మరియు పైబడిన పురుషులు మరియు బాలుర కొరకు తరగతులు.

***ఉపశమన సమాజము:*** 18 ఏండ్లు మరియు పైబడిన స్త్రీల కొరకు తరగతులు.

***యువతులు:*** 12 నుండి 18 ఏండ్ల బాలికల కొరకు తరగతులు.



***ప్రాథమిక:*** 3 నుండి 11 వయస్సు గల పిల్లల కొరకు గుంపుగా ఆరాధన మరియు తరగతులు. 18 నెలల నుండి 3 ఏండ్ల వయస్సు గల పిల్లల కొరకు నర్సరీ తరచుగా అందుబాటులోనుండును.


సంస్కార సమావేశ సమయము: ______________________________

సంఘ చిరునామా: ______________________________

______________________________

______________________________

# నేను ఏమి చేయవలెను?




- *మోర్మన్ యొక్క గ్రంథమును చదువుము.*

  *సూచింపబడిన పఠనములు:* ______________________

  ______________________________________________

  ______________________________________________

  ______________________________________________

  ______________________________________________

- *మిషనరీలు బోధించేది సత్యమని తెలుసుకోవటానికి ప్రార్థన చేయుము.*
- *సంఘానికి హాజరగుము.*
- *బాప్తీస్మము తీసుకోవటానికి సిద్ధపడుము* ______________________
- *ఆయన పిల్లల కొరకు పరలోక తండ్రి యొక్క ప్రణాళిక గురించి ఎక్కువగా నేర్చుకోవటానికి www.mormon.org దర్శించుము.*
- *ఆధునిక దిన ప్రవక్తల ద్వారా దేవుడు పునఃస్థాపించిన సత్యములను గూర్చి ఎక్కువగా నేర్చుకోవటం కొనసాగించుము.*

  *తరువాత అపాయింట్‌మెంట్:* ______________________

  *మిషనరీల పేర్లు మరియు ఫోను నంబరు:*

  ______________________________________________

  ______________________________________________

## యేసు క్రీస్తు
## యొక్క కడవరి దిన
## పరిశుద్ధుల సంఘము

**www.mormon.org**

**ఇమేజ్ క్రెడిట్స్**

ముఖ చిత్రం: ఆయన లేచియున్నాడు నుండి వివరణ, డేల్ పార్సన్ చేత. © డేల్ పార్సన్. నకలు చేయరాదు.

11 పేజి: గెత్సేమనేలో క్రీస్తు నుండి వివరణ, హారీ ఆండర్సన్ చేత

13 పేజి: గ్రెగ్ ఓల్సన్ చేత ఆయన లేచియున్నాడు, గ్రెగ్ ఓల్సన్. నకలు చేయరాదు.

స్టీవ్ బండర్సన్ చేత 3, 4, 22, 23 పేజిలు

© 2005 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులూ కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది.

ఆంగ్ల ఆమోదము: 11/05. అనువాద ఆమోదము: 11/05. రక్షణ ప్రణాళిక యొక్క అనువాదము. 01189 421

TELUGU

4 02011 89421 8

01189 421